

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

# వైభవంగా యాదగిరీశుడి తిరుకల్యాణం

**● అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్న భక్తులు**

యాదగిరిగుట్ట, నవంబర్ 29 : యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. గంటన్నర పాటు అర్చక బృందం శాస్త్రోక్తంగా జరిపారు. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శ ఆళ్వారులను కొలుసూ హోమం జరిపారు. స్వామి, అమ్మవార్లను దివ్యమనోహరంగా ముస్తాబు చేసి గజవాహనంపై వేంచేపు చేసి వెలుపలి ప్రాకార మండపంలో ఊరేగించారు. అనంతరం లక్ష్మీసమేతుడైన కల్యాణ మూర్తులను ముస్తాబు చేసి భక్తులకు అభిముఖంగా అధిష్టించి కల్యాణతంతును జరిపారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నారసింహుడిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామివారికి నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. సాయంత్రం స్వామివారికి తిరువీధిసేవ, దర్బార్‌సేవ వైభవంగా జరిపారు. రాత్రి ప్రధానాలయ ముఖ మండపంలో ప్రతిష్ఠామూర్తులకు తిరువారాధన, సహస్రనామార్చన జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. అనుబంధ రామలింగేశ్వరాలయంలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కొండకింద వ్రత మండపంలో దంపతులు పాల్గొన్నారు. సుమారు 13వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖజానాకు రూ.20,10,595 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ ఎన్.గీత, అనువంశికధర్మకర్త బి.నరసింహమూర్తి తెలిపారు.



స్వామివారి కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

# పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**వంగపల్లిలో ఓటు హక్కు వినియోగించుకోనున్న బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి**

యాదగిరిగుట్ట, నవంబర్ 29 : ఆలేరు నియోజకవర్గంలో 223 పోలింగ్ లోకేషన్‌లో 309 పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచారు. ఆలేరు పట్టణంలో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ హన్మంత్ కే జెడంగే పరిశీలించారు. ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మండలంలోని వంగపల్లిలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురంలో, తుర్కపల్లి మండలంలోని గొల్లగూడెంలో బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఆత్మకూరు(ఎం) మండలంలోని పారుపల్లిలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, మోటకొండూర్‌లో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, మండలంలోని వర్టూర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్ ఓటు వేయనున్నారు.



ఆలేరు పట్టణంలో ఎన్నికల సామగ్రి పంపిణీ చేస్తున్న అధికారులు

## గెలుపు ధీమాలో బీఆర్ఎస్ అభ్యర్థి..

బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్ రెడ్డి గెలుపు ధీమాలో ఉన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో నియోజకవర్గం కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగింది. సాగుజలాలు అందించడంలో సఫలీకృతులయ్యారు. దీంతో పాటు ప్రపంచమే అబ్బురపడే విధంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి జరిగింది. దీంతో పాటు ప్రభుత్వ గురుకులాలతో విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్య చేరువైంది. ఇప్పటికే జరిగిన అభివృద్ధి చూసి ఈసారి సైతం కారు గుర్తుకు ఓటేస్తే అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్న ఆలోచన ఓటర్ల మదిలో ఉంది. ఎన్నికల మ్యానిఫేస్టో, తుర్కపల్లిలో గ్రీన్ ఇండస్ట్రీయల్‌పార్క్, దాతారుపల్లి టూరిజం హబ్, యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాల ఏర్పాటుతో పాటు సీఎం కేసీఆర్‌పై నమ్మకంతో మూడోసారి గొంగిడి సునీతను అసెంబ్లీకి పంపేందుకు కంకణబద్ధులైన్నట్లు తెలుస్తోంది.



ఆలేరు పట్టణంలో ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రానికి బయల్దేరుతున్న సిబ్బంది



ఆత్మకూరు(ఎం)లోని పోలింగ్ కేంద్రంలో విద్యుద్దీపాల ఏర్పాటును పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఆనందరావు



మోటకొండూర్‌లో పోలింగ్ కేంద్రానికి వస్తున్న సిబ్బంది



భువనగిరిలోని డిస్ట్రిబ్యూటరీ కేంద్రంలో ఎన్నికల సామగ్రిని సరి చూసుకుంటున్న ఎన్నికల సిబ్బంది



భూదాన్‌పోచపల్లిలో పోలింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది





వలిగొండ : సంగెంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి



మోటకొండూర్‌లోని పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**

I METTU SATHISH KUMAR S/o. RAMAIAH (OLD NAME) R/o. H.No.8-1-357, Kranthi Nagar Colony, Nalgonda Town and District. vide affidavit dated 23/11/2023 sworn before notary/ advocate BACHU VENKATARAMANA Changed my name METTU SATEESH KUMAR, S/o. Ramaiah (NEW NAME

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |